# పొలాల అమావాస్య నోము

పూర్వకాలములో ఒక కుగ్రామమునందు ఏడుగురు అన్నదమ్ములుండేవారు. వారి భార్యలు ఏడుగురు పొలాల అమావాస్య నోమును నోచుకోవలేలని నిర్ణయించుకున్నారు. అమావాస్య రేపనగా ఆఖరి తోటి కోడలుకి కొడుకుపుట్టి చనిపోవడము జరిగినది. అందున తోటి కోడళ్లు పొలాల అమావాస్య నోమును నోచుకోవడము జరగలేదు. వార్నాచ్చి చిన్న తోటి కోడల్ని తిట్టుకున్నారు ఆఖరి కోడలు ఆరు సంవత్సరములపాటు పొలాల అమావాస్య ముందు రోజున బిడ్డను కనడం ఆబిడ్డ చనిపోవడం జరిగుతున్నది. ఆ కారణము చేత వారు ఆరు సంవత్సరములపాటు ఈ నోమును నోచుకోన లేదు. నోము చేదినదన్న ఉక్రోషముతో ఆరుగురు తోటి కోడళ్ళు చిన్న కోడలుని నానా దుర్భాషలాడుతూ బాధపెడుతూ వుండేవారు.

ఏడవ సంవత్సరము కూడా యదా ప్రకారం పొలాల అమావాస్య ముందురోజున చిన్న కోడలుకి కొడుకు పుట్టడము జరిగినది. తోటి కోడళ్ళు ఈసడింపులకు దెప్పిపోడుపులకు వెరచి చిన్నకోడలు తన బిడ్డ శవాన్ని ఇంతదాచి తోడి కోడళ్ళతో కలిసి పొలాల అమావాస్య నోమును నోచినది. ఆనాటి రాత్రి ఆమె తన బిడ్డ శవాన్ని తీసుకుని పూడ్చిపెట్టుటకోరకు ఊరి బయటకు వెళ్ళినది. గ్రామ సంచారము చేస్తు న్న పోలేరమ్మ బిడ్డా ఎందుకు ఏడుస్తు న్నావు ఈ అర్ధరాత్రి వేళలో ఎక్కడకు బయలుదేరినావు అని ప్రశ్నించినది. తల్లీ ఏడవక నేనేమి చేయగలను ఈ భుజానగాలవాడు నా బిడ్డడు నిన్న చనిపోయినాడు. గతంలో ఆరుగురు బిడ్డలు అమావాస్య ముందు రోజున చనిపోవుట వల్ల నోములు నోచుకోవడము జరగలేదు. నన్ను నా తోటి కోడళ్ళు నానా దుర్భాషలాడి ఈసడించు కునేవారు. ఈ సారి కూడా వారివల్ల మాటలు పడలేక బిడ్డది చావును దాచిపెట్టి పొలాల అమావాస్య వ్రతం చేసాను. అందువల్లనే ఏడుస్తు న్నాను ఏడుగురు బిడ్డలను ఎదాదికోకరిని పోలేరమ్మకు అప్పగిస్తు న్నాను నామొర తీరేదా! తట్టుకోలేక అబద్ధమాడాను. నోము పూర్తవదముతో బిడ్డది శవాన్ని పోడ్చేందుకు బయలు దేరానై చెప్పింది.

అంతట ఆ పోలేరమ్మ తల్లి ఆమె వేదనను చూసి జాలిపడి అమ్మవారు ఆమెకు కొన్ని అక్షింతాలిచ్చి ఈ అక్షింతలను నీ కుమారులను పాతిన సమాధులపై చల్లి వారిని వారివారి పేర్లతో పిలవవలసినడిగా చెప్పి అంతర్ధానమయ్యెను చిన్న కోడలు అక్షింతలతో వెళ్లి సమాదులపై తాను తెచ్చిన బిడ్డడి శవం పైనా చల్లి వాళ్ళను వారివారి పెర్లనుపెట్టి పిలిచింది. వారంతా సజీవులై లేచివచ్చి తల్లివెంట ఇంటికి చేరుకున్నారు. తోటి కోడల్లంతా జరిగిన సంగతి అంతయు విని ఆనందిన్చినారు. ప్రతి సంవత్సరం వాళ్ళంతా పొలాల అమావాస్య నోమును భక్తి శ్రద్ధలతో చేసి సుఖముగా జీవించారు.